# శాతవాహన విశ్వవిద్యాలయం
# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కరీంనగర్
# తెలుగు విభాగము
## Telugu Syllabus Outcomes
## 2020-2021
# మొదటి సంవత్సరం
### సెమిస్టర్-I

| | |
|---|---|
| పేపర్ పేరు | తెలుగు |
| పేపర్ కోడ్ | 202 |
| క్రెడిట్స్ | 4 |
| మొత్తం పని గంటలు | 50 |

ఈ కోర్సు పూర్తయ్యాక విద్యార్థులు క్రింది అంశాలు నేర్చుకోగల్గుతారు.

1. ప్రాచీన కవులయిన నన్నయ, సోమనల జీవిత విశేషాలను, రచనలను గురించి తెలుసుకోవడమే కాక వారి రచనా శైలిని అధ్యయనం చేస్తారు. శకుంతల, గొడగూచి పాత్రల ద్వారా ఉన్నత వ్యక్తిత్వ విలువలు పెంపొందించుకుంటారు.
2. ఆధునిక కవుల గురించి తెలుసుకోవడమే కాకుండా వారి రచనల ద్వారా ప్రేమ, సమానత్వం, సహజీవన సంస్కృతి, ఆత్మవిశ్వాసం మొదలైన విలువలు నేర్చుకుంటారు.
3. ఉపవాచకం ద్వారా అధ్యయన స్థాయి పెంచుకోగలుగుతారు. రుద్రమదేవి పాత్ర ద్వారా నిరుపమాన ధైర్యసాహసాలు విజయం కల్గిస్తాయని, చరిత్ర అధ్యయనం ద్వారా లోటుపాట్లు గ్రహించి చక్కటి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని గ్రహిస్తారు.
4. భాషా వ్యాకరణాంశాలపై పట్టు సాధిస్తారు.

### సెమిస్టర్-II

| | |
|---|---|
| పేపర్ పేరు | తెలుగు |

| | |
|---|---|
| పేపర్ కోడ్ | 202 |
| క్రెడిట్స్ | 4 |
| మొత్తం పని గంటలు | 50 |

ఈ కోర్సు పూర్తయ్యాక విద్యార్థులు క్రింది అంశాలు నేర్చుకోగల్గుతారు.

1. ప్రాచీన కవిత్వ విశేషాంశాలను గ్రహించడంతో పాటు విశ్వాసం, పట్టుదల, సహనం, కార్యదీక్ష, దక్షత మొదలైన లక్షణాలు, ఆవశ్యకత గ్రహించి నేర్చుకుంటారు.
2. ఆధునిక కవిత్వ విశేషాలు గ్రహిస్తారు.
3. వచన కవిత్వ ప్రత్యేకతను గ్రహిస్తారు. తెలంగాణా వచన శైలి విలక్షణతను అవగతం చేసుకుంటారు.
4. వ్యాకరణాంశాలపై అవగాహన పెంపొందించుకుంటారు.

# రెండవ సంవత్సరం

## సెమిస్టర్-III

| | |
|---|---|
| పేపర్ పేరు | తెలుగు |
| పేపర్ కోడ్ | 302 |
| క్రెడిట్స్ | 3 |
| మొత్తం పని గంటలు | 40 |

ఈ కోర్సు పూర్తయ్యాక విద్యార్థులు క్రింది అంశాలను నేర్చుకుంటారు.

1. ప్రాచీన పద్య కవిత్వ విశేషాలను గ్రహిస్తారు. వ్యక్తిత్వంలో వాక్చతురత ప్రాధాన్యత, సమయం, విద్యల ప్రాముఖ్యతను గ్రహిస్తారు.
2. ఆధునిక పద్యభాగం ద్వారా ఆధునిక కవుల పద్య రచనా శైలిలోని సారళ్యాన్ని గ్రహిస్తారు. బలవంతులుగా మారాలంటే బలమైన వ్యక్తిత్వం అవసరమని గ్రహిస్తారు.
3. అలంకారాలు మనిషి మాటకు ఎంతో వన్నె తెస్తాయని గ్రహిస్తారు.

## సెమిస్టర్-IV

| | |
|---|---|
| పేపర్ పేరు | తెలుగు |
| పేపర్ కోడ్ | 402 |
| క్రెడిట్స్ | 3 |
| మొత్తం పని గంటలు | 40 |

ఈ కోర్సు పూర్తయ్యాక విద్యార్థులు క్రింది అంశాలను నేర్చుకుంటారు.

1. ప్రాచీన పద్యాల మాధుర్యం గ్రహిస్తారు. అంతేకాకుండా జీవన విలువలైన వినయం, వాక్కాలన ప్రాధాన్యతను భక్తి ఆవశ్యకతను గుర్తిస్తారు.
2. ఆధునిక పద్యభాగ శైలిని గ్రహిస్తారు. మానవత్వం మన మతం కావాలని గుర్తించడంతో పాటు చారిత్రక స్ఫూర్తిని అందిపుచ్చుకోవడంలోని అవసరాన్ని గుర్తిస్తారు.

3. వచన సాహిత్యపు విలక్షణతను ఆకళించుకుంటారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి తెలంగాణా పరిస్థితిని, తెలుగు కథా పరిమళాలను గ్రహిస్తారు.